సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం
RNI APTEL / 2018/76380
# సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
జాతీయ తెలుగు దినపత్రిక
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 15 | పేజీలు : 08, వెల రూ. 2 రూ/ | ఆదివారం 05-04-2026

## అమరావతి పనుల్లో వేగం పెంచండి..
# గడువులో రాజీ లేదు

### "రాజధాని నిర్మాణం అనేది కేవలం ఒక కాంట్రాక్ట్ వర్క్ కాదు

- ★ఎన్నో ప్రాజెక్టులు చేసి ఉండొచ్చు, కానీ ఒక రాజధాని నగరాన్ని నిర్మించే అవకాశం అందరికీ దక్కదు"
- ★రూ.57,821 కోట్ల విలువైన పనుల పురోగతిని ముఖ్యమంత్రి క్షుణ్ణంగా సమీక్షించారు
- ★ప్రస్తుతం రాజధానిలో 20 వేల మంది కార్మికులు, నిపుణులు
- ★ఈ బృహత్కార్యంలో పాలుపంచుకుంటున్న మీరంతా చరిత్రలో భాగస్వాములు అవుతున్నారు



అమరావతి: అమరావతి రాజధాని నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను, నిర్మాణ సంస్థల ప్రతినిధులను ఆదేశించారు. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో రాజధాని నిర్మాణ పనులపై మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీ మిగతా.. 2లో



2లో

### కర్ణాటకలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ.. సైనిక్ స్కూల్ ప్రారంభం..

- ●తెలుగువారికి అండగా ఉంటామన్న లోకేశ్
- ●ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ.. తెలుగు వారికి అండగా ఉంటామని భరోసా
- ●'చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసిన క్లిష్ట సమయంలో సింధనూరు, రాయచూర్‌లోని తెలుగు ప్రజలు మాకు అండగా నిలిచారు
- ●మీ రుణం తీర్చుకునేందుకే ఇక్కడికి వచ్చాను. తెలుగువారు ప్రపంచంలో ఎక్కడున్నా తెలుగుదేశం పార్టీ వారికి అండగా ఉంటుంది"



2లో

### 28 జిల్లాలతో ఏపీ కొత్త మ్యాప్...!

- } గతంలో 13 జిల్లాలుగా ఉన్న ఏపీ, వైఎస్ జగన్ హయాంలో 26 జిల్లాలుగా మారింది
- } పరిపాలనా సౌలభ్యం కోసం రాష్ట్ర పటంలో మార్పులు చేసిన ప్రభుత్వం
- } 28 జిల్లాలతో కూడిన నూతన మ్యాప్‌ను ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ అధికారికంగా విడుదల
- } ఈ మ్యాప్‌లో రాష్ట్ర రాజధానిగా అమరావతిని స్పష్టంగా పేర్కొనడం గమనార్హం
- } వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, పోలవరం ప్రాజెక్టు ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం

### భారత్‌కు రావాల్సిన ఇరాన్ ఆయిల్ ట్యాంకర్ చైనాకు... క్లారిటీ ఇచ్చిన కేంద్రం



2లో

- చైనాకు మళ్లిందనే వార్తా కథనాలు, సోషల్ మీడియా పోస్టులు వాస్తవ విరుద్ధం"
- భారత్ 40కి పైగా దేశాల నుంచి ముడి చమురును దిగుమతి చేసుకుంటుంది

### టెక్ దిగ్గజ సంస్థ 'డెల్'ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన ఇరాన్




2లో

- ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్ కార్ప్ ఈ మేరకు సంచలన ప్రకటన విడుదల
- అమెరికా ఐటీ సంస్థలు ఆ దేశానికి గూఢచారులుగా పనిచేస్తున్నాయి

### చంద్రుడికి చేరువగా ఆర్టెమిస్-2.. భూమి అద్భుత చిత్రాలు పంపిన వ్యోమగాములు



- సుమారు 50 ఏళ్ల తర్వాత తొలిసారిగా చంద్రుడి వైపు వెళుతున్న వ్యోమగాములు
- నాసా విడుదల చేసిన చిత్రాలలో ఓరియన్ క్యాప్సూల్ కిటికీ నుంచి వంపు తిరిగిన భూమి అంచు
- చిత్రంలో తెల్లటి మేఘాలతో కప్పబడిన సముద్రాలు, ఆకుపచ్చని అరోరాతో మెరుస్తున్న పూర్తి భూగోళం అద్భుతం



2లో

### అబద్ధాలు చెప్పడంలో రేవంత్‌కు ఆస్కార్: బండి సంజయ్

- }తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలు కావడం లేదని స్పష్టం
- }ఆరు గ్యారంటీలపై చర్చలు సిద్ధమా అని బండి సంజయ్ సవాల్
- }'సెంట్రల్ యూనివర్సిటీలో అరాచకం చేశారు
- }అలా ఇక్కడ చేయవద్దు. నెమళ్లు, పక్షులు, ఉన్నాయి పర్యావరణాన్ని రక్షించాలి

## పర్యావరణ పరిరక్షణ దిశగా
# అభివృద్ధి చేస్తాం

- ★భారత్‌లో పత్తి ఉత్పత్తి, నాణ్యతలో అగ్రగామిగా తెలంగాణ
- ★2047 నాటికి దక్షిణాసియా వస్త్ర పరిశ్రమ రాజధానిగా తెలంగాణ
- ★ఇక్కడ వస్త్రోత్పత్తి పరిశ్రమ కాదు.. మనకు ఒక జీవనాధారం

### ప్రపంచానికి సరితూగే విధానాలు.. మానవ వనరులే బలం



హైదరాబాద్: 'భారత్‌తోపాటు ప్రపంచ వ్యాప్తంగా పత్తి ఉత్పత్తి, నాణ్యతలోనూ తెలంగాణ అగ్రగామిగా ఉంది. వరంగల్ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో ప్రపంచస్థాయిలో పేరొందిన సంస్థలు దుస్తుల తయారీ పరిశ్రమలను ఏర్పాటు చేశాయి. నైపుణ్యం, సంకల్పం, అత్యుత్తమ మానవ వనరులు, ప్రపంచానికి సరితూగే విధానాలతోపాటు వస్త్ర పరిశ్రమపై తెలంగాణకు దూరదృష్టి కూడా ఉంది. తెలంగాణ పత్తి చేల నుంచి లండన్, న్యూయార్క్, పారిస్, మిలాన్, టోక్యో, దుబాయ్ ఫ్యాషన్ షోల వరకు అనేక అంశాల్లో మేం కలిసి పనిచేస్తున్నాం.

హైదరాబాద్ భారతదేశానికి మాత్రమే కాదు..ప్రపంచానికి కూడా సినిమా నిర్మాణ కేంద్రంగా ఎదుగుతూ హాలీవుడ్ స్థాయికి చేరింది. టాలీవుడ్, బాలీవుడ్ ఇప్పటికే హైదరాబాద్‌ను తమ నిర్మాణ కేంద్రంగా ఉపయోగిస్తున్నాయి. సినిమా రంగం ద్వారా కూడా ఫ్యాషన్ రంగాన్ని ప్రోత్సహిస్తాం. పెట్టుబడులతో వచ్చే వారికి మౌలిక సదుపాయాలు, భూమి, విద్యుత్, నీరు, ఇతర మిగతా.. 2లో



2లో

### హైదరాబాద్ నుంచి శ్రీశైలానికి హెలికాప్టర్ యాత్ర.. 9 నుంచి ప్రారంభం

- ● సోమశిల మీదుగా సాగే ఈ యాత్రలో కృష్ణానది, నల్లమల అడవుల అందాలను గగనతలం నుంచి వీక్షించే అద్భుత అవకాశం
- ● సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు తెలంగాణ పర్యాటక శాఖ ప్రణాళికలు సిద్ధం
- ●ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంలో భాగంగానే ఈ హెలీ టూరిజాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు
- ● బెల్-407 మోడల్ హెలికాప్టర్‌ను ఈ యాత్ర కోసం వినియోగించనున్నారు

## గీత దాటితే సస్పెన్షన్ తప్పదు
### ఎమ్మెల్యే అరవిందబాబుపై చంద్రబాబు సీరియస్

- రాజకీయాల్లో సుదీర్ఘ కాలం ఉండాలనుకుంటున్నారా? లేక ఒక్కసారే ఎమ్మెల్యేలుగా మిగిలిపోవాలను కుంటున్నారా? మీరే తేల్చుకోవాలి" అంటూ వార్నింగ్
- ప్రభుత్వానికి, పార్టీకి చెడ్డపేరు తెచ్చేలా ప్రవర్తిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు
- మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత కార్యాలయాల నుంచి ఫోన్లు వచ్చినా ఎమ్మెల్యే తన పంతం వీడకపోవడం చర్చనీయాంశమైంది
- వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీ గౌరవాన్ని పణంగా పెట్టేది లేదు



అమరావతి: పల్నాడు జిల్లా నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు వ్యవహారశైలిపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, పార్టీకి చెడ్డపేరు తెచ్చేలా ప్రవర్తిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు. మిగతా.. 2లో

## ఉత్తరాది విద్యార్థులు తమిళం, తెలుగు నేర్చుకుంటారా?
### కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టులో మరోసారి ఎదురుదెబ్బ

- : కేంద్రాన్ని ప్రశ్నించిన సీఎం స్టాలిన్
- 2026-27 విద్యా సంవత్సరం నుంచి 6వ తరగతి విద్యార్థులకు త్రిభాషా విధానాన్ని అమలు చేయాలి
- ఇది రాజకీయ ప్రేరేపిత చర్య అని, దేశ భాషా వైవిధ్యానికి తూట్లు పొడిచే ప్రయత్నం
- "ఇది సాధారణ విద్యా సంస్కరణ కాదు. భారతీయ భాషలను ప్రోత్సహిస్తున్నామనే ముసుగులో హిందీని రుద్దేందుకు జరుగుతున్న ఆందోళనకర ప్రయత్నం



తమిళనాడు: కేంద్ర ప్రభుత్వం, సీబీఎస్ఈపై తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 2026-27 విద్యా సంవత్సరం నుంచి 6వ తరగతి విద్యార్థులకు త్రిభాషా విధానాన్ని అమలు చేయాలన్న ప్రతిపాదనపై ఆయన మండిపడ్డారు. మిగతా.. 2లో

## బీఆర్ఎస్‌దే విజయం..
### క్యాతనపల్లి మున్సిపాలిటీపై గులాబీ జెండా

- ▶▶మంచిర్యాల జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీపై గులాబీ జెండా
- ▶▶ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ బీఆర్ఎస్ కైవసం
- ▶▶క్యాతనపల్లి చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు కాంగ్రెస్ దూరంగా ఉంది
- ▶▶బీఆర్ఎస్-సీపీఐ కూటమికి స్పష్టమైన బలం ఉన్నది. కాంగ్రెస్ అభ్యర్థులు ఏడు స్థానాల్లోనే గెలిచారు




మంచిర్యాల: తెలంగాణలో బీఆర్ఎస్‌కు ఘన విజయం దక్కింది. మంచిర్యాల జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగిరింది. క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్‌గా బీఆర్ఎస్ కౌన్సిలర్ గొడిశెల సంధ్యారాణి ఎన్నికయ్యారు. మిగతా.. 2లో

## బిజెపి యువమోర్చా అధ్యక్షుడిగా శివ కేశవ్



**ప్యాపిలి ఏప్రిల్ 04 (సీమ కిరణం న్యూస్ ) :** ప్యాపిలి పట్టణానికి చెందిన బిజెపి యువ నాయకుడు శివ కేశవ్ ను బీజేపీ యువమోర్చా ప్యాపిలి మండల అధ్యక్షుడిగా నియమించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, బీజేపీ యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి ల ఆదేశాల మేరకు, నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు, యువమోర్చా జిల్లా అధ్యక్షులు శిలివేరి వెంకటేష్, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సొప్పాకుల విజయభాస్కర్, ప్యాపిలి మండల అధ్యక్షులు దామోదర్ నాయుడు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కేసి మద్దిలేటి సూచనల మేరకు ఈ నియామకం జరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శివ కేశవ్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా తన వంతు బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తానని తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని కూడా ఆయన పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు శివ కేశవ్ నియామకంపై హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## డోన్ కొత్తపేటలో అంగన్వాడి

# సెంటర్ -13 లో సర్వే నిర్వహణ



**డోన్ టౌన్, ఏప్రిల్ 04,(సీమ కిరణం న్యూస్) :** డోన్ కొత్తపేటలోని అంగన్వాడి సెంటర్-13లో మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లల సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక సర్వే నిర్వహించారు. పిల్లల మానసిక, మేధో, శారీరక, సామాజిక మరియు భాషా అభివృద్ధిని మెరుగుపరచడమే ఈ సర్వే యొక్క ముఖ్య ఉద్దేశ్యంగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాకెట్ లెర్నింగ్ ఆర్గనైజేషన్, ఐసిడిఎస్ (ఐ సి డి ఎస్) విభాగంతో కలిసి చేపట్టింది. సర్వేలో భాగంగా పిల్లల అభివృద్ధి స్థాయిని అంచనా వేసి, వారికి అవసరమైన శిక్షణా విధానాలపై సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో రాకెట్ లెర్నింగ్ ఆర్గనైజేషన్ ప్రతినిధి గౌతమి, సీడీపీవో శంషాద్ బేగం, సూపర్వైజర్ పరమేశ్వరి, అంగన్వాడి టీచర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఊరి బడిని కాపాడుకుందాం

### ప్రధానోపాధ్యాయులు శివయ్య





**ప్యాపిలి ఏప్రిల్ 04 (సీమ కిరణం న్యూస్ ) :** మండల పరిధిలోని బావిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో , 9 వ తరగతి చదువుతున్న బాలికలు వచ్చే విద్యాసంవత్సరం 10 వ తరగతికి వెళ్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆ విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం శనివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా ప్రధానోపాధ్యాయులు శివయ్య మాట్లాడుతూ బావిపల్లి పాఠశాలలో చదువుతున్న 9 వ తరగతి విద్యార్థులు వచ్చే విద్యాసంవత్సరం మన పాఠశాలలోనే 10 వ తరగతి చదువుతారని ఇప్పుడు మన గ్రామంలో పూర్తిగా ఒకటవ తరగతి నుంచి 10 వ తరగతి వరకు పాఠశాల ఉందని, ఎట్టి పరిస్థితుల్లోనూ గ్రామంలోని తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలకు పిల్లలను పంపవద్దని,మంచి ఉపాధ్యాయులు ఉన్నారని,మంచి బోధన కొనసాగిస్తున్నామని అన్నారు.పాఠశాలకు ముఖ్య అతిథులుగా వచ్చిన గ్రామస్తులు సతీష్, డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ లు పాఠశాలకు 25 వేల రూపాయల విలువైన ప్రింటర్ ను అందచేశారు.పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న వారిని పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటరమణ,మదన గోపాల్,మద్దిలేటి,ఇబ్రహీం,మద్దయ్య నాయుడు, సుమలత,శివ ప్రసాద్,మాబు సుబహాన్,షమీనా గ్రామస్తులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బి ఆర్ నాయుడిని వెంటనే

# చైర్మన్ పదవి నుండి తొలగించాలి

### మండల వైసిపి నాయకులు





**ప్యాపిలి ఏప్రిల్ 4 (సీమ కిరణం న్యూస్):** వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పరమ పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బి.ఆర్. నాయుడు అనైతిక కార్యకలాపాలు, ఆయన వ్యవహార శైలి తిరుమల పవిత్రతను రోజు రోజుకు దిగజార్చుతున్నా చంద్రబాబు ఎటువంటి స్పందన లేకపోవడంతో బి.ఆర్ నాయుడిని వెంటనే చైర్మన్ పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ స్థానిక పట్టణంలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజా కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే సుజాతమ్మ జన్మదిన వేడుకలు







**ప్యాపిలి ఏప్రిల్ 04 (సీమ కిరణం న్యూస్ ) :** డోన్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు కోట్ల సుజాతమ్మ పుట్టినరోజు వేడుకలను ప్యాపిలి మండల టిడిపి ఇంచార్జ్ ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి, మైనారిటీ నాయకులు, కోట్ల కుటుంబ అభిమాని ఖాజా పీర్, మాజీ ఎంపీపీ తొప్పేల శ్రీనివాసులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా నారాయణమూర్తి ఆధ్వర్యంలో శనివారం ప్యాపిలి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా భారీ కేక్ ను కట్ చేసి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడతూ నియోజకవర్గం లో పార్టీ కార్యకర్తలకు ఆపద సమయాల్లో అండగా ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకురాలు సుజాతమ్మ అని, అలాంటి నాయకురాలు ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజులను మరిన్ని జరుపుకోవాలని, అత్యున్నత పదవులు అధిరోహించాలని సర్వమత ప్రార్ధనలు చేశామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మెట్టుపల్లె సుదర్శన్, కొంగనపల్లె మధు, ఎస్కె వలి,ప్రిన్సిపాల్ మధు,రాజా రవి,నడిగడ్డ నాగేంద్ర, గండికోట పెద్ద రామాంజనేయులు,చిన్న వెంకటరెడ్డి,డాక్టర్ రామ్మోహన్,వార్డు మెంబెర్ వెంకటేష్, బాలకృష్ణ, కడితం ప్రతాప్ రెడ్డి, బండి రమేష్, ముత్యపు శీను, తదితరులు పాల్గొన్నారు.

# 32 వ వార్డులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే కోట్ల







**డోన్ టౌన్, ఏప్రిల్ 04,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణంలోఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమంలో భాగంగా డోన్ పట్టణంలోని 32వ వార్డు శ్రీనివాస నగర్ నందు ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించి అనంతరం రచ్చబండ కార్యక్రమంలో నిర్వహించారు.ఈ సందర్భంగా, ప్రజలు నీటి సరఫరా, రోడ్లు, పింఛన్లు, విద్యుత్, ఆరోగ్య సదుపాయాలు వంటి ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే గారికి వివరించారు.ఎమ్మెల్యే ప్రతి వినతిని శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత శాఖాధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలుతీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజలు ఎప్పుడైనా తమ సమస్యలను తెలియజేయవచ్చని సూచిస్తూ, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “కాలనీ ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న రాస్తా మరియు కరెంట్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడం మా ప్రాధాన్యత. ప్రజల అవసరాలు, అభివృద్ధి పనులు ఎప్పటికప్పుడు మా దృష్టిలో ఉంటాయి. ఇకపై కూడా కాలనీ అభివృద్ధికి కావాల్సిన అన్ని చర్యలు తీసుకుంటాం” అని తెలిపారు.అలాగే, వెంటనే పూర్తి చేయాల్సిన మిగతా చిన్నపాటి సౌకర్యాల పనులను సంబంధిత శాఖలకు ఆదేశించినట్లు చెప్పారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా తెలియజేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయడం లక్ష్యమని పేర్కొన్నారు.ఎన్నాళ్లుగా ఉన్న కాలనీ రోడ్డు మరియు కరెంట్ డీపీ సమస్యలను పరిష్కరించి, దాదాపు 600 కుటుంబాలకు ఉపశమనాన్ని అందించిన ఎమ్మెల్యే కి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, 



అధికారులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# డోన్ లో బిఆర్ నాయుడును

# తొలగించాలని వైసిపి నాయకుడు శ్రీరాములు డిమాండ్








**డోన్ టౌన్, ఏప్రిల్ 04,(సీమ కిరణం న్యూస్):** వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పరమ పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బి.ఆర్. నాయుడు అనైతిక కార్యకలాపాలు, ఆయన వ్యవహార శైలి తిరుమల పవిత్రతను రోజు రోజుకు దిగజార్చుతున్నా చంద్రబాబు గారు ఎటువంటి స్పందన లేకపోవడంతో బి.ఆర్ నాయుడిని వెంటనే చైర్మన్ పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ డోన్ పట్టణంలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజా కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు ,ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి , నంద్యాల జిల్లా వాలంటరీ విభాగం అధ్యక్షులు పోస్ట్ ప్రసాద్ , జడ్పిటిసి రాజ్ కుమార్ , మండల అధ్యక్షుడు సోమేశ్ యాదవ్ , మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రామచంద్రుడు , సీనియర్ న్యాయవాది నాగభూషం రెడ్డి , పాలుట్ల రఘురామ్ ,ఆర్ట్ రమణ , నాగేంద్ర మూర్తి ,వంశీ , చంద్ర , తదితరులు పాల్గొన్నారు

# డోన్ లో మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ జన్మదిన వేడుకలు







**డోన్ టౌన్, ఏప్రిల్ 04,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణం లోని పాత బస్టాండ్ నందు శనివారం డోన్ మాజీ ఎం ఎల్ ఏ కోట్ల సుజాతమ్మ జన్మదిన వేడుకలను డోన్ టీడీపీ నాయకులు ఘనంగా జరిపారు. మొదట టీడీపీ నాయకులు కేకు ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కోట్ల సుజాతమ్మ జన్మదిన సందర్భంగా పాత బస్టాండ్ నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యేగా కోట్ల సుజాతమ్మ ఉన్నప్పుడు డోన్ పట్టణంలో ప్రతి వీధి వీధి తిరిగి ఇంటి పట్టాలు మంజూరు చేయించారని, పట్టణంలో గుడిసె అనేది లేకుండా ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లు మంజూరు చేయించారని వారు గుర్తు చేశారు. 2004 సంవత్సరం నుండి నేటి వరకు డోన్ పట్టణ ప్రజలకు త్రాగు నీ టి సమస్య లేదంటే అది కోట సుజాతమ్మ మంజూరు చేయించిన గాజులదిన్నె మంచినీటి పథకం ద్వారానే అని వారు అన్నారు. పట్టణంలోని సొంత ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయించి పట్టణంలో నివాసయోగ్యమైన వివిధ కాలని లు ఏర్పాటు చేయించిందని వారు అన్నారు



